నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
6 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# అంపశయ్యపై..
# చేనేత పరిశ్రమ



ఒకప్పుడు చేతి వృత్తుల్లో రారాజుగా రాణించిన చేనేత కార్మికులు నేడు ఆదరణ లేక వృత్తిని వదిలి వలస బాట పట్టారు. పడుగు పోగు ని నమ్ముకుని భుజాలు కాయలు కాసేలా మగ్గం తిప్పిన కార్మికుల కుటుంబాల్లో మరణ మృదంగం ధ్వనులు వినిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు రోజంతా పడుగు పట్టినా కడుపు నింపుకునే గుప్పెడు మెతుకుల కు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదు. దీంతో చేనేత పని లో అద్భుత వస్త్రాలు నేచే కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఈ రంగం ఉనికి, ఉపాధిని కోల్పోయే దశకు చేరుకుంది. ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా చేనేత సొసైటీల్లో అవినీతి వేళ్లూనుకుపోయినమూతపడుతున్నాయి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- బోగస్ సొసైటీలచేతుల్లో చేనేత విలవిల
- మాస్టర్స్ వీవర్స్ పైనే ఆధారం
- పత్తాలేని చేనేత గణన
- పోరు బాటలో కార్మికులు
- చేనేత సొసైటీలకు అవినీతి చీడ
- కళాత్మక వస్త్రాలు కనుమరుగు

జిల్లాలో అనేక చేనేత సొసైటీలు మూతపడి పోతున్నాయి. అనేక చేనేత సంఘాలు అప్పుల ఊబిలోకి కూరుకుపోయాయి. కొంతమంది నాయకులు కార్మికుల పొట్ట గొట్టి సబ్సిడీ నిధులను దండుకునేందుకు బోగస్ సొసైటీలను సృష్టించి చేనేత బతుకులను ఛిద్రం చేస్తున్నారు. ఈ వృత్తి పై నమ్మకం లేక అపు రూపమైన చేనేత చీరలు, అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన ఖద్దరు వస్త్రాలను సృష్టించ గల కళాత్మకత ఉన్న కార్మికులు ఎందరో బ్రతుకు తెరువు కోసం వలస బాట పట్టారు. మరికొందరు వృత్తిని వదిలి గుప్పెడు మెతుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి పొట్ట పోషించు కుంటున్నారు. సంక్షోభంలో చిక్కుకున్న చేనేత పరిశ్రమ ను పాలకులు అశ్రద్ధ చేయడం వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాలోని సుమారు 12 వేల మందికి పైగా కార్మికులు ఈ వృత్తిని వదిలి వెళ్లారు. గుంటూరు జిల్లా పరిధిలో మంగళగిరి, తెనాలి, చేబ్రోలు, పొన్నూరు, బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, రేపల్లె, పేటేరు, భట్టిప్రోలు, పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, ఫణిదం ప్రాంతాల్లో ఉన్న అనేక మంది కార్మికులు ఈ వృత్తిని వదిలేస్తున్నారు. తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకున్న కార్మికులు అనేకమంది అప్పుల బాధ పడ్డారు. బాకీ తీరకపోవడంతో ఆత్మ అభిమానాన్ని చంపుకోలేక పలువురు కార్మికులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వారి దరిచేరడం లేదు.

**రుణమాఫీ ఎండమావే**

ఎన్నికల్లో చేనేతలకు రుణమాఫీ చేస్తామని పాలకులు చేస్తున్న ప్రకటనలు ఎండమావిగానే మారాయి. హామీలు నెరవేరకపోతే, కార్మికుల నెత్తిన అప్పుల కుంపటి మరింత భారంగా మారే పరిస్థితి ఉంది. చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని కార్మికులు వాపోతున్నారు. అప్పుల ఊబి నుండి బయటపడలేక బలవన్మరణాలు పాల్పడుతున్న సంఘటనలు గతంలో జరిగాయి. దీనికి శాశ్వత పరిష్కార మార్గాన్ని అన్వేషించాలనే సంకల్పం పాలకుల్లో లేదు. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న కార్మికులను పాలకులు ఆదుకోవడం లేదు. దీంతో అనేక మంది కార్మికులు చేనేత రంగానికి దూరం అవుతున్నారు.

**చేనేత గణన ఏది**

25 ఏళ్లు దాటినా ఇంతవరకు రాష్ట్రంలో చేనేత జనాభా లెక్కలు తేల్చలేదు. తొలిసారిగా మిగతా 3వ పేజీలో

# తనకు లేని అధికారాన్ని జగన్ కోరడమా?


- ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని అసెంబ్లీకి రాకుండా ఇంట్లో అలిగి కుర్చుంటారా?
- ప్రతిపక్ష హోదాపై జగన్ హైకోర్టుకు వెల్లడమా.!
- మన్నవ మోహనకృష్ణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా జగన్ వ్యవహారశైలీ ఉందని టెక్నాలజీ సర్వీస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ బుధవారం విమర్శించారు ఈ సందర్భంగా మన్నవ మాటల్లోనే విందాం.. 'ప్రతిపక్షం మాకు కాకుండా ఇంకెవరికి ఇస్తారు?' అంటూ జగన్ మీడియా ముందు మాట్లాడటం అతనిలోని అహంకారాన్ని బయటపెడుతుంది. లేదని, రాదని తెలిసి కూడా ప్రతిపక్ష హెూదా కోరుతూ ఇంట్లో కూర్చుని ప్రెస్ మీట్‌లు పెట్టినంత మాత్రానా అబద్ధాలు నిజాలు కావాలేవన్న సంగతి ఆయన తెలుసుకోవాలి. ఆనాడు టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టే సభలో ప్రతిపక్ష హెూదా లభించింది. అంతేగానీ ఇందులో జగన్ దయాదాక్షిణ్యాలు ఏంలేవు. ఇప్పుడు వైసీపీకి ప్రజలు 11 సీట్లు



మాత్రమే ఇచ్చారు. కనీసం 18 మంది ఎమ్మెల్యేలు లేకుండా సభలో హెూదా కోరడం అత్యాశే అవుతుంది.” అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. అధికారం ప్రజలు ఇచ్చేది కానీ... దయాదాక్షిణ్యాలపై ఆధార పడేది కాదన్నారు. జగన్ ప్రజాస్వామ్యం, చట్టం, ధర్మం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. ఈ మేరకు బుధవారం వైసీపీ నాయకుడు జగన్ చేసిన వ్యాఖ్యాలపై మన్నవ మోహనకృష్ణ గుంటూరులో స్పందించారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చొంటాను అంటే కుదరదని, ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని అసెంబ్లీకి రాకుండా ప్రజాప్రతినిధులు ఇంట్లో అలిగి కుర్చుంటారా? అని ప్రశ్నించారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజల కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలేదనని... ఆ మాత్రం జ్ఞానం జగన్‌కు లేకపోవడం మిగతా 3వ పేజీలో



# నేడు మద్యం షాపులకు లాటరీ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఈనెల 6వ తేదీన గీత సామాజిక వర్గాల మద్యం టెండర్లకు లాటరీ తీయడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సమక్షంలో లాటరీ తీయడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లాలో పల్నాడు జిల్లాలోని 13 మద్యము షాపులకు గీత సామాజిక వర్గం వారికి సంబంధించి 199 దరఖాస్తులు మిగతా 3వ పేజీలో

## క్రికెట్ మ్యాచ్‌లో కృష్ణాజిల్లా ఫస్ట్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు రెండవ రోజున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పశువైద్యుల క్రికెట్ లీగ్ 2025 నాగార్జున యూనివర్సిటీ రోడ్డులోని డాక్టర్ స్పోర్ట్స్ అకాడమీ, ఎమ్మెస్సార్ ఎమ్మెస్సార్ ప్రసాద్ క్రికెట్ అకాడమీ , విజయకుమార్ కొరియర్ గ్రౌండ్స్ లో జరుగుతున్న క్రికెట్ లీగ్ మ్యాచ్ లకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం. శ్రీనివాసరావు గారు ముఖ్య కార్య నిర్వహణ అధికారి, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ గుంటూరు వారు హాజరై క్రికెట్ టీమ్ మెంబర్స్ అందరిని పరిచయం చేసుకొని వారి అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈరోజు జరిగిన మ్యాచ్ల వివరములు – నెల్లూరు, చిత్తూరు మధ్య జరిగిన మ్యాచ్లో చిత్తూరు జిల్లా విజేతగా నిలవగా, కృష్ణ, గుంటూరు మధ్య జరిగిన మ్యాచ్లో కృష్ణా జిల్లా విజేతగా నిలిచింది. విజయనగరం, కర్నూలు మధ్య జరిగిన మ్యాచ్లో కర్నూలు విజేతగా నిలిచింది. తూర్పుగోదావరి మరియు కడప జరిగిన మధ్య మ్యాచ్లో తూర్పుగోదావరి విజేతగా నిలిచింది. శ్రీకాకుళం మరియు వైజాగ్ మధ్య జరిగిన మ్యాచ్లో శ్రీకాకుళం విజేతగా నిలిచింది. పశ్చిమగోదావరి మరియు ప్రకాశం జిల్లా మధ్య జరిగిన మ్యాచ్లో ప్రకాశం జిల్లా విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారావు గారు, సంయుక్త సంచాలకులు, డాక్టర్ కె.వి.సత్యనారాయణ గారు, ఉపసంచాలకులు, గుంటూరు జిల్లా మరియు రాష్ట్ర వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్షులు, డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మరియు గుంటూరు జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 13 ఉమ్మడి జిల్లాల పశువైద్య క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని చాటారు.

## ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా చేస్తున్నాం

**3 వంతెనల వద్ద నుండి శారదా కాలనీ రోడ్ విస్తరణ పనులూ ప్రారంభిస్తున్నాం**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా చేస్తున్నామని, 3 వంతెనల వద్ద నుండి శారదా కాలనీ రోడ్ విస్తరణ పనులు కూడా ప్రారంభిస్తునామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం 3 వంతెనల ప్రాంతం నుండి చేపట్టాల్సిన రోడ్ విస్తరణ పనుల మార్కింగ్‌ని పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమరావతి రోడ్ నుండి 3 వంతెనల వరకు గతంలో చేపట్టిన రోడ్ విస్తరణ పనుల్లో కొన్ని ప్రాంతాల్లో పెండింగ్ ఉన్నాయని, శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అలాగే 3 వంతెనల దగ్గర నుండి శారదకాలనీ మెయిన్ రోడ్ ని కూడా మాస్టర్ ప్లాన్ మేరకు విస్తరణ చేయాలని, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

## దువ్వాడ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు ఆధ్వర్యంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ నందు దువ్వాడ శ్రీనివాస్ మీద కేసు నమోదు చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి మీద అనుచితి వ్యాఖ్యలు చేస్తూ జనసేన నాయకులను కార్యకర్తలను కించపరిచే విధంగా సైకో అని మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా నెలకు 50 కోట్లు అమ్ముడుపోయాడని దిగజారుడు కామెంట్ చేసిన దువ్వాడ శ్రీనివాస్ మీద వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీనివాస్ గారు నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్ కుమార్ గారు నగర కార్యదర్శి ఫణి కుమార్ శర్మ గారు, 31 వ డివిజన్ అధ్యక్షులు లాల్ అహ్మద్ గారు 22వ డివిజన్ అధ్యక్షులు శ్రీ సయ్యద్ షర్ఫుద్దీన్ గారు, 29 డివిజన్ సీనియర్ నాయకులు తాడికొండ కిషోర్ గారు మరియు ఎర్రబోతుల శివ గారు, టిడిపి నాయకులు చాంద్ భాషా గారు 25వ డివిజన్ నాయకులు కోటేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగ లక్ష్మి ఆదేశించారు.బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర మహిళ శిశు సంక్షేమం , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , అడిషనల్ ఎస్పీ సుప్రజ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులతో మాట్లాడుతూ మహిళా సాధికారిత, జీవనోపాదులు మెరుగుదలకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మార్చి 8వ తేదీ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సం ఘాల ఉత్పత్తుల అమ్మ కాలకు రూపొం దించిన ఈ కామర్స్ యాప్ ద్వారా కొనుగోలు జరిగేలా గ్రామ ప్రాంతాల్లో డిఆర్డిఏ, పట్టణ ప్రాంతాల్లో మెప్మా అధి కారులు స్వయం సహా యక సంఘాల మహి ళలను సమన్వయం చేసు కుంటూ చర్యలు తీసుకో వాలన్నారు. స్వయం సహా యక సంఘాల సభ్యులకు జీవనోపాదుల మెరుగు దలకు నిర్దేశి ంచిన సంక్షేమ పథకాలు ఈ బైకు, ఈ ఆటో, ఇతర స్వయం ఉపాధి పథకాల ద్వారా మంజూరు చేసిన యూనిట్లు మహిళా దినోత్సవం నాటికి గ్రౌండిగ్ జరిగేలా బ్యాంక్ అధికారులను సమన్వయం చేసుకుంటూ సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. వివిధ శాఖల ద్వారా మహిళ

**అధికారులకు పిలుపునిచ్చిన కలెక్టర్**

సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరిస్తూ సభా ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. మహిళ రక్షణకు అమలు చేస్తున్న కార్యక్రమాలపైన పోలీస్ శాఖ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించిన మహిళల సన్మాన కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ జయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, మెప్మా పీడీ విజయలక్ష్మీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి కె. మయూరి , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ షరీఫ్ , జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఏడి సువార్త , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 10న వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషన్ కార్యాలయం ముందు ధర్నా




**గుంటూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీ వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషన్ కార్యాలయం ముందు– గుంటూరులో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు ,వ్యవసాయ కార్మిక ,రైతు కూలీ సంఘాలు బుధవారం బ్రాడీపేట లోని పియల్ రావు భవన్లో జరిగిన సమావేశంలో సంఘాలు నాయకులు కోరడం జరిగింది. వ్యవసాయ రంగాన్ని కాపాడాలని వ్యవసాయ రంగంలో కార్పొరేటర్ రంగాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. దీంట్లో భాగంగా ఈనెల 10వ తేదీ గుంటూరులోనే చుట్టకుండా సెంటర్లో గల వ్యవసాయ కమిషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ధర్నా ముఖ్య డిమాండ్స్ మద్దతు ధరల చట్టం వెంటనే చేయాలని పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం పూర్తిగా భరాయించాలని, నష్టపోయినప్పుడు పూర్తిగా నష్టపరిహారం రైతులకు చెల్లించాలన్నారు. ధరల స్థిరీణీకరణ పేరుతో రాష్ట్రంలో 5వేల కోట్లు కేటాయించి పంటలకు కనీస మద్దతు ధర వచ్చేటట్టు చూడాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేవలం 300 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. రకరకాల తెగులుతూ మిర్చి, పత్తి ఇతర పంటలు దెబ్బతిన్నప్పుడు కనీసం సలహాలు,సూచనలు ఇవ్వటానికి వ్యవసాయ శాఖ మరియు శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలన్నారు . కౌలు రైతులకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేయటం లేదన్నారు. గత ప్రభుత్వం పద్ధతి లోఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ కింద ఇవ్వవలసిన 20 వేలు ఇంతవరకు అతీగతీ లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కేరళ తరహాలో పూర్తి రుణమాఫీ చేసి రైతులును అప్పుల్లో నుంచి బయటపడేయ్యాలన్నారు. ఈనెల 10వ తేదీన గుంటూరులో జరిగే ధర్నాలు రైతులు, వ్యవసాయ కార్మికులు ,రైతు కూలీలు, ఆదర్శ రైతులకు పాల్గొని జయప్రదం చేసి ప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, వేల్పూరి నరసింహారావు, రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి,బి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాధిపదికన కాలువలు నిర్మించాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఏడు నెలల క్రితం కాలువలు పగలకొట్టారు దీంతో ప్రజలు ఇళ్ళ ముందు పేరుకుపోయిన మురుగుతో దుర్గంధాన్ని భరించలేక పోతున్నారు మరోవైపు దోమల కాటుతో విష జ్వరాలతో అల్లాడుతున్నారు అయినా ఒక్క అధికారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు, కమీషనర్ గారూ ప్రజలకు ఇంకెన్నాళ్ళీ నరకం అంటూ జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో లేకపోయినా ఇంకా వైసీపీ నేతల మాట విని ఇష్టానురీతిగా కాలువలు పగలగొట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయన కమీషనర్ పులి శ్రీనివాసులుని కోరారు. బుధవారం స్థానిక శ్రీనివాసరావుతోటలో జనసేన శ్రేణులతో కలిసి అయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఏడు నెలలుగా తాము పడుతున్న బాధలను ఏకరువు పెట్టారు. భరించలేని దుర్వాసనతో, విపరీతమైన దోమలతో నరకయాతన పడుతున్నా ఒక్కరూ తమని పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో అల్లాడుతున్నామన్నారు. దుర్వాసన పోవటానికి ఐదు నిముషాలకోసారి సాని టైజర్ జల్లుకుంటున్నామన్నారు. ఇళ్ళలోకి రాకపోకలు సాగించటం పెద్ద ప్రయాసగా మారిందన్నారు. ఇక వ్యాపారాలు సైతం సరిగ్గా సాగటం లేదని, రావటానికి దారి లేకపోవడంతో పాటూ విపరీతమైన దుర్గందం వల్ల షాప్ కి ఎవరూ రావటం లేదని బాధని వ్యక్తం చేశారు. ఒక్క పది నిముషాలు అధికారులు ఇక్కడకి వచ్చి నిలుచుంటే మేము పడే బాధలు అర్ధమవుతాయని ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ

**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

హరి మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారుల్లో బాధ్యతా రాహిత్యం పెరిగిపోయిందని మండిపడ్డారు. ఏడు నెలలుగా ప్రజలు అల్లాడుతుంటే కనీసం పట్టించుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పదే పదే చెబుతున్న పారదర్శకత, జవాబుదారీతనం అధికారుల్లో ఎక్కడా కనపడటం లేదని విమర్శించారు. ఏఈ, డీఈ, సంభందిత అధికారులు, సచివాలయం సిబ్బంది నిద్రపోతున్నారా అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా యుద్ధప్రాధిపదికన కాలువలు నిర్మించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్, నగర కార్యదర్శి మెహబూబ్ బాషా, స్టూడియో బాలాజీ, నందూరి స్వామి, వడ్డె సుబ్బారావు, తోట సుబ్బారావు, స్థానికులు ధనలక్ష్మి, రమ, పువ్వాడ హరి, రాజు, చేబ్రోలు సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి




## జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్ రాజ్

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండల సమాఖ్యలో మండల స్థాయి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు, సెర్ప్ సిబ్బంది ప్రకృతి వ్యవసాయశాఖలతో మండలం లెవెల్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగుకి ముఖ్యఅతిథిగా ఏడిఏ శ్రీకృష్ణదేవ రాయలు హాజరై మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలం లో పీఎండీస్(నవధాన్య విత్తనాలు)చల్లాలని చూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడ పీడల్ని నివరించడం జరుగుతుందని సూచించడం జరిగింది. జిల్లా ప్రాజెక్టు మీనేజర్ అమలకుమారి మాట్లడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సొయింగ్ వేయడం వలన నేల గుళ్ళబారుతుంది, నీటినినిలువ చేసుకొనే శక్తి పెరుగుతుంది, నీటి ఎద్దడిని తట్టుకో గలుగుతుంది, ప్రధాన పంట ఖర్చు తగ్గుతుంది ఆదాయం పెరుగుతోంది అని తెలియ జేయడం జరిగింది. జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ ప్రతి యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లో గల ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా చూడాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కూరగాయలు ఆకులు తీసుకోవడం వల్ల వాటిలో విషపూరితమైన రసాయన పురుగు మందులు అధికంగా ఉన్నందువలన భయంకరమైన క్యాన్సర్ గుండె జబ్బు రక్తహీనత వస్తుందని సూచించడం జరిగింది. ఏపిఎమ్ ఉషాశ్రీ మాట్లడుతూ మండల సమాఖ్య, గ్రామసంఘం, ఎస్ హెచ్ జి లలో ప్రకృతి వ్యవసాయం అజెండాగా పెట్టాలని, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో సపోర్ట్ చేయాలనీ చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో గత నాలుగు సంవత్సరాలు పైబడి నవధాన్య సాగు చేసి ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులకు సన్మానం చేయడం జరిగింది. తరువాత వేసవికాలంలో కూడా విత్తనాలు మొలకెత్తడానికి వీలుగా విత్తన గుళికల విధానం ఎలా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల సీసీలు కోటి, ఎమ్ ఎస్ ఓబీ జ్యోతి, ఎమ్ ఏ ఒ శ్రీనివాస రెడ్డి, సెరికల్చర్ యాకూబ్,జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి అప్పలరాజు, డివిజన్ మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. రైతులు పాల్గొనడం జరిగింది.

# దెబ్బలు తట్టుకోలేక గడ్డి మందు తాగి చనిపోయిన అంజిబాబు : సిఐ వెంకట్రావు




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ మాస్టర్ రామారావు చెప్పిన కథనం ప్రకారం మృతుడు అంజిబాబు అను వ్యక్తి సత్తెనపల్లి నివాసి కాగా అక్కడ అతనికి కొన్ని అప్పులు ఏర్పడినట్లు వాటిని తీర్చలేని పరిస్థితుల్లో ఉన్నట్లు రామారావుకు చెప్పినాడని కొంతకాలం అప్పుల వాళ్ళు నుండి తప్పించుకొనుటకు గాను పిడుగురాళ్ల వచ్చి రామారావు యొక్క రైల్వే క్వార్టర్స్ లో తలదాచుకున్నట్లు తెలిసింది. అంజి బాబుతో పాటు అతను స్నేహితుడైన గవన్ కుమార్ రెడ్డి అంజి బాబుకు తోడుగా వచ్చి ఉన్నాడు. అంజిబాబు గతంలో సత్తెనపల్లికి చెందిన షేక్ మహబూబ్ సుభాని సుప్రీం అను వ్యక్తికి. రూ. 2,50,000/- లు అప్పు ఉన్నాడు, దానికి గాను షేక్ మహబూబ్ సుభాని, సుప్రీమ్ తన స్నేహితులతో కలిసి అంజిబాబును వెతుక్కుంటూ పిడుగురాళ్ల రైల్వే క్వార్టర్స్ కు ఉదయం సుమారు గం 9-30 గంటల సమయంలో పిడుగురాళ్ల రైల్వే క్వార్టర్స్ కు వచ్చి అక్కడ అంజిబాబును గుర్తించి మాట్లాడుకుందాం రా అని అంజి బాబును తనతో పాటు గవన్ కుమార్ రెడ్డిని తీసుకొని షేక్ మహబూబా సుభాని, సుప్రీం తోపాటు కారులో బయలుదేరినాడు, హైవేపై ఖలీల్ దాబా ఎదురుగా ఉన్న కాళీ ప్లాట్స్ ల దగ్గరకు అందరూ వెళ్లి. అక్కడ సుప్రీం తనకు రావాల్సిన అప్పు గురించి అంజిబాబుతో గొడవపడినాడు, అక్కడ ఇద్దరూ చేతులతో కొట్టుకున్నారు. తర్వాత అంజిబాబు సుప్రీంకు ఇవ్వవలసిన డబ్బులు కోసం తనకు తెలిసిన వాళ్ళని ఫోన్లో డబ్బు అడుగుతాడు కానీ ఎవరూ డబ్బులు ఇవ్వనందున అంజిబాబు మనస్థాపానికి గురైనట్లు, అంతట అందరూ కలిసి అక్కడ నుండి బయలుదేరి పిల్లోట్ల పక్కన ఉన్న నాగేశ్వరరావు పురం తండా శివారుపలలోకి వెళ్లినట్లు అక్కడ సాయంత్రం వరకు ఉన్నట్లు, తర్వాత మృతుడిని అందరూ కలిసి చాలామంది రెచ్చగొట్టినట్లు, ఏం చేయాలో అర్థం కాక మందు తెచ్చి ఇస్తే తాగి చనిపోతానని మృతుడు అనగా, సుప్రీం తనతో పాటు వచ్చిన వ్యక్తులతో గడ్డి మందు డబ్బా కొనుక్కొని తెచ్చి ఇవ్వగా మృతుడు తనంతట తానుగా మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగినట్లు అంతట ముద్దాయిలు భయపడి పారిపోగా మృతుడు పిడుగురాళ్ల వచ్చి విజయ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొంది, మెరుగైన చికిత్స కోసం గుంటూరులోని రమేష్ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయాడని. పై కేసులోని ప్రత్యక్ష సాక్షి అయిన గవన్ కుమార్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు.

# మార్చి 18వ తేదీన చలో విజయవాడ




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించాలని కోరుతూ మార్చి 18వ తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మధ్యాహ్నం భోజన కార్మికుల పాల్గొనాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్నంలోని కన్నెగంటి హనుమంతు భవనంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం చీమకుర్తి సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల పల్నాడు జిల్లా కార్యదర్శి డి శివకుమారి హాజరై మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న జీతాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కొత్త మేము వలన అతను ఖర్చు భారం పెరుగుతుందని అందువలన మేనూ చార్జీ పెంచాలని, సబ్సిడీ ప్రకారం గ్యాస్ ఇవ్వాలని, వంట సామాన్లు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం మార్చి 18వ తేదీన చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వెనక పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన కార్మికులు షేక్ సైదాబీ, నాగేంద్రం, వెంకటేష్ , షేక్ జానీబి, మరల శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తనకు లేని అధికారాన్ని జగన్ కోరడమా?

(మొదటి పేజీ తరువాయి)

బాధాకరమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని శాసనసభలన్నీ పార్లమెంట్ సంప్రదాయాలనే అనుసరిస్తున్నాయని సెక్షన్ 121సి ప్రకారం ఏదైనా సభలో సభ్యుల సంఖ్యలో పదో వంతు ప్రతిపక్షానికి ఉండాలనే అంశం లోక్‌సభ రూలింగ్ ఉందని ఈ విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. తగిన సభ్యులు లేరన్న సంగతి తెలిసి కూడా ప్రతిపక్ష హోదాపై జగన్ హైకోర్టుకు వెల్లడం... సభాపతి, ఉపసభాపతులపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సభ గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. తనకు లేని అధికారాన్ని జగన్ కోరుకుంటున్నారని, ప్రజలు గౌరవం ఇవ్వకుండా ఛీ కొట్టినప్పుడు హోదా ఇవ్వాలని ఎలా కోరుకుంటారని నిలదీశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేసిన రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఇప్పుడు అమలు చేయడం కుదరదని, వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ఇప్పటికైనా జగన్ తన తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు.

# అంపశయ్యపై చేనేత పరిశ్రమ

(మొదటి పేజీ తరువాయి)

1995లో దేశవ్యాప్తంగా చేనేత కార్మికుల జనాభా లెక్కలు తేల్చారు. అప్పటి లెక్కల ప్రకారం గుంటూరు జిల్లాలో సుమారు 45 నుంచి 50 వేల మంది కార్మికులు ఈ వృత్తిలో ఉన్నారు. ఏడు ఈ సంఖ్య 20 శాతానికి పడిపోయింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లాలో మంగళగిరి, చేబ్రోలు, పొన్నూరు, భట్టిప్రోలు, సత్తెనపల్లి ఫణిదం, తదితర ప్రాంతాల్లోని కార్మికులు నేచిన నేత వస్త్రాలు గతంలో దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందాయి. ఉన్న కార్మికులు కేవలం 17 నుండి 18 శాతం మాత్రమే సొంత మగ్గాలు ఉన్న కార్మికులు ఉన్నారు.

**మాస్టర్ వీవర్స్ పైనే ఆధారం**

ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోవడంతో అనేకమంది చేనేత కార్మికులు ఇప్పటికీ మాస్టర్ వీవర్స్ పైన ఆధారపడుతున్నారు. మాస్టర్ వీవర్స్ అప్పుగా అందించిన మగ్గాలపై నేతనే స్తూ వాళ్లు ఇస్తున్న కొద్దిపాటి కూలీతో చావలేక బ్రతకలేక బతుకుబండిని లాగుతున్నారు. అనేక మంది కార్మికులు అద్దె మగ్గాలపై పనిచేస్తూ సంపాదించింది కాస్త అద్దె చెల్లింపు కే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేత నేస్తున్న వారిలో నాలుగు నుండి 5 శాతం కార్మికులకు పటిష్ఠమైన మగ్గాలు ఉండగా ఎక్కువశాతం కార్మికులు గుంట మగ్గా ల పైనే నేత చేస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే మగ్గాల గోతిలోకి నీరు చేరి సుమారు నెల రోజుల పాటు జీవన ఉపాధి కోల్పోతున్నారు. పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు. అయినా వారు చేస్తున్న వృత్తిపై భరోసా లేకపోవడంతో కొత్త వృత్తులలోకి వెళ్తున్నారు. ప్రస్తుతం పలువురు చేనేత యువకులు ఈ వృత్తికి దూరంగా ఉంటున్నారు. వ్యవసాయం తరువాత ఈ వృత్తిలోనే 70 శాతం మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు.

**ఆదరించని పాలకులు..**

పాలకులు చేనేత ఆదుకోవడం లేదు. ఎందరో ప్రముఖులు చేనేత విశిష్టతను పదేపదే చెబుతున్న అవసరమైన వనరులను మాత్రం సమకూర్చటం లేదు. పాలకుల విధానం వల్ల జవులి రంగం అభివృద్ధి చెంది చేనేత నిర్వీర్యం అవుతుంది. కేటాయించిన కొద్ది నిధులను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీని వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. కార్మికులకు గతంలో ఉపయోగపడిన పొదుపు నిధి, దీనదయాల్, స్కర్ట్ వంటి పథకాలు . రద్దయ్యాయి. మరమగ్గాల కు నిధులు కేటాయించడం లేదు. పట్టు పెంపకం ద్వారా సిల్కు ఉత్పత్తి చేసి %వ% చాలా మంది కార్మికులకు ఉపాధి కల్పించే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. చేనేతకు చేటు తెచ్చే విధంగా సిల్కు వంటి ముడిసరుకులను చైనా వంటి దేశాల నుండి చేసుకుంటున్నారు. దీనివల్ల సిల్కు వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగాయి. మన దేశంలో ఉన్న కొద్దిపాటి పరిశ్రమలు దీంతో మూతపడ్డాయి. చేనేత మరమగ్గాల కార్మికులకు రుణ మాఫీ చేయాలి గత ప్రభుత్వం నిర్ణయించిన అప్పట్లో అది అమలు జరగలేదు. కార్మికులకు పనులు లేక జిల్లా వ్యాప్తంగా 60 శాతానికి పైగా సొసైటీలు మూతపడ్డాయి. చేనేత సమస్యల పరిష్కారం కోసం రోశయ్య కమిటీ చేసిన సిఫార్సులు ఇప్పటికీ కాలేదు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగానే ఉంటున్నాయి. కేటాయించిన నిధులను కార్మికుల సంక్షేమం కోసం వినియోగించిన ఆ కణాలు కూడా లేదంటున్నారు. కష్టనష్టాలను వెల్లదీస్తున్న కార్మికుల సమస్యలను గాలికి వదిలారు అనే వాదన వినవస్తోంది. చేనేతను తరచుగా ఆదుకుంటున్న ఆప్కో ను కష్టాలు చుట్టుముట్టాయి. ప్రతి ఏటా బకాయిలు పేరుకుపోతున్న ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుంది ఇకనైనా చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారి అభ్యున్నతికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

# నేడు మద్యం షాపులకు లాటరీ

(మొదటి పేజీ తరువాయి)



వచ్చాయని తెలిపారు. లాటరీ దగ్గించుకున్న వాళ్లకి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. కావున టెండర్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరు. లాటరీ నిర్వహించు సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. దరఖాస్తుదారులు అందరూ తప్పక తమ వెంట దరఖాస్తుదారు అప్లికేషన్ కాపీ, ఎంట్రీ పాస్ మరియు తహాశీల్దార్ జారీ చేసిన కుల మరియు ఉప కుల ధృవీకరణ పత్రములను వెంట తీసుకొని రావాల్సి ఉంది . లాటరీ లో మద్యము షాపులు పొందిన సెలెక్ట్. (ఎంపిక కాబడిన) దరఖాస్తుదారుడు గవర్నమెంట్ వారికి చెల్లించవలిసిన మొదటి విడత 1/6 వంతు రిటైల్ ఎక్సైట్ టాక్స్ ను వెంటనే చెల్లించవలెను. ప్రతి మద్యము దకాణమునకు ఒక సెలెక్ట్ అప్లికెంట్ మరియు ఇద్దరు రిజర్వ్ అప్లికెంట్స్ లను కూడా ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

# మిర్చి క్వింటా 25వేలకు కొనుగోలు చేయాలి

## పల్నాడు జిల్లా రైతు, ప్రజా సంఘాల డిమాండ్




**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

మిర్చి క్వింటాకు రూ.25 వేలకు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పల్నాడు జిల్లా రైతు, ప్రజా సంఘాల సమన్వయ సమితి నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం అఖిలపక్ష రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాధాకృష్ణ మాట్లాడుతూ... పల్నాడు జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టారని చెప్పారు. పంట దిగుబడి వచ్చేసరికి ధరలు అమాంతం పతనమ య్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఓ వైపు గిట్టుబాటు ధరలేకపోవడం మరోవైపు అప్పులు పెరిగిపోవడంతో మిర్చి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వాపోయారు. ప్రభుత్వం తలచుకుంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా క్వింటాకు రూ.25 వేల చొప్పున కొనుగోలు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఇలా జరిగితేనే భవిష్యత్తులో రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తాడని అన్నారు. లేకుంటే అప్పుల భారంతో రైతులు మరింత సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాలో 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే వరికపుడిశల ప్రాజెక్టు మూడు సార్లు శంకుస్థాపన జరిగినా, నేటికీ నిధులు కేటాయించ కపోవడం అన్యాయం అన్నారు. ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్క డనే అన్న చందంగా ఉంద న్నారు. ఇప్పటికైనా వెనకబ డిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటా యించాలని కోరారు. ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రెడ్ భాషా ,రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదన్నారు. అన్నదాత సుఖీభవ కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే

పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, కె ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ కృష్ణ మాట్లాడుతూ.. ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం మెడల వంచి వ్యవసాయాన్ని దెబ్బతీసే మూడు చట్టాలను వెనక్కి నెట్టారని, అయినా సరే మళ్లీ దొడ్డి దారిన అవే చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు చేసే ప్రయత్నాలను రైతాంగం సమష్టిగా తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, మస్తాన్ వలి, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కంబాల కొండలు, పుల్లారెడ్డి, వెంకట్రావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోట నాయక్ పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు కెనడా నందు విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయి

**- వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్**



పెదకాకాని మేజర్ న్యూస్ :- ప్రతిభావంతులైన విద్యార్థులకు కెనడానందు విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ద్వైపాక్షిక సంబంధాల కోసం రాష్ట్రంలో పర్యటిస్తున్న న్యూఢిల్లీ లోని కెనడా హైకమిషన్ మంత్రి (వాణిజ్య వ్యవహారాలు) రయాన్ వార్డ్, హైదరాబాద్లోని కెనడా ట్రేడ్ కమీషనర్ విక్రమ్ జైన్తో కలసి వివిఐటి కళాశాలను సందర్శించారు. వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ లతో కలిసి కళాశాలలోని మౌళిక వసతులు, సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్లను వీక్షించిచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్, స్టూడెంట్ ఎక్స్చేంజ్ తోపాటుగా ఉపాధితో కూడిన ఉన్నత విద్యను అందించేందుకు, విద్యార్థులకు భారతదేశం,కెనడాల మధ్య పరిశోధనా కార్యకలాపాలను రూపొందించేరుకు వీలుపడేలా కెనడా మంత్రితో చర్చలు సాగినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి



ఈపూరు మేజర్ న్యూస్:- క్రీడారంగంలో యువత ప్రతిభ చూపుతూ,జీవితంలో క్రీడా స్ఫూర్తిని చాటాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలం లోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు బిపిఈడి ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని కె వెంకటేశ్వరి ఈనెల 3 మరియు నాలుగవ తేదీలలో ఎంఏఎం ఫార్మసీ కళాశాలల ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని యూనివర్సిటీ జట్టు ఎంపికై తమిళనాడు రాష్ట్రంలోని అలగప్ప యూనివర్సిటీలో మార్చి 29 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా ముఖ్యమని, క్రీడల మనిషికి శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, ఒత్తిడి తట్టుకునేలా సహకరిస్తా యన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన తమ కళాశాల విద్యార్థిని కె వెంకటేశ్వరిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్ సిహెచ్ అరవింద్ ఎం దాసు కె వంశీ చైతన్య తదితరులు అభినందించారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలి..



వినుకొండ మేజర్ న్యూస్ : పశుసంపద పెరిగి, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచా లకులు డాక్టర్ పి రామారావు అన్నారు. మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మీరు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. వినుకొండ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బెల్లంకొండ సరోజాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నరసరావు పేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ పి రామారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాడి రైతులు పశువుల పెంపకంలో పశు వైద్యాధికారులు, సిబ్బంది సలహాలు, సూచనల మేరకు పశువులకు, దూడలకు వ్యాక్సిన్లను తగు మోతాదులో వేయాలన్నారు. దీనివల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. అనంతరం డి ఎల్ డి ఏ గుంటూరు పశు వైద్యాధికారి డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యం ద్వారా తెలియదల ఉత్పత్తి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి మండల పశువైద్యాధికారులు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.



## బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు

నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలో పెద్దవరం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అచ్చట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీలను గౌరవించాలని కోరారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి స్త్రీలని, బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగని తెలియజేస్తూ బాలికలను బాగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, పలువురు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థలం, హద్దులు ఒక్కటే... దస్తావేజులు, పేర్లు ఫేక్

### ఆత్మకూరులో వైకాపా జిల్లా నాయకురాలి భూ కబ్జా

**266 గజాల స్థలానికి తప్పుడు పత్రాలతో దర్జాగా కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్**

**సర్వే నెంబర్ మార్పుతో నకిలీ మరణ ధృవీకరణ ప్రతాలు, ఫ్యామీలీ మెంబర్ పత్రాలు పొందుపరిచి, నకిలీ దస్తావేజు లు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ ... మరల డబల్ రిజిస్ట్రేషన్ చేయించిన వైనం.**

**మంగళగిరి రూరల్ పోలీసులను అశ్రయించిన బాధితుడు**



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన వైకాపా జిల్లా నాయకురాలు నకీలీ పత్రాలు సృష్టించి, 264 గజాల స్థలాన్ని తన కుమారుడి పేర రిజిస్ట్రేషన్ చేయించి, మరల పలువురికి డబల్ రిజిస్ట్రేషన్ చేయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళ గిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన కొమర వొలు సాంబశివరావు వద్ద నుండి ఆత్మకూరు సర్వే నెం. 158/ డి లో 264 గజాల స్థలాన్ని తెనాలి కి చెందిన జొక్కా రామకృష్ణ 03 ఏప్రిల్ 2007న మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు డాక్యుమెంట్ నెం. 3786 /2007 కొనుగోలు రిజిస్టేషన్ చేయించుకున్నారు.

ఆత్మకూరు గ్రామానికి చెందిన వైకాపా జిల్లా మహిళ నాయకురాలు, క్రీయాశీలకంగా వ్యవహరించి, నాయకురాలి కుమారుడి పేర నకీలీ ప్రతాలతో ది. 21 ఏఫ్రిల్ 2022 న ఆత్మకూరు సర్వే నెం. 158 సి1 గా పొందుపరిచి, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 4196/ 2022 రిజిస్ట్రేషన్ చేయించారు. స్థలానికి సంబంధించిన నకలు తీసుకుని వాటి ఆధారంగా తప్పుడు పేర్లు కలిగిన వ్యక్తు లను అసలు యాజమానులుగా, నకిలీ తప్పుడు ధృవపత్రాలతో అమ్మినట్లుగా పూర్వికుల అస్దిగా డాక్యుమెంట్ లో పొందు పరిచారు. తదుపరి 15284/ 2024, 15285/ 2024, డాక్యుమెంట్లతో 264 గజాల స్థలాన్ని ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేయిం చారు. స్దానికుల ద్వార సమాచారం తెలుసుకున్న అసలు స్థల యాజమాని జక్కా రామృష్ణ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ది. 21.02.2025న ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టారు.

మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ బాలగురవయ్య విచారణ లో భాగంగా మంగళగిరి ఎస్ఆర్వో డాక్యుమెంట్ నెం.11079/ 2024, 11080/ 2024, 11081/2024, గుర్తించారు. డబల్ రిజిస్టేషన్ కలిగిన డాక్యుమెంట్లను రద్దు పరిచారు. బాధితుడు జక్కా రామకృష్ణ మంగళగిరి రూరల్ పోలీసులను అశ్రయిం చగా, పోలీసులు విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో కొనసాగుతోన్న ఫేస్ వాష్ అండ్ గో





పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :పల్నాడు జిల్లాలోని జాతీయ రహదారుల పై "బ్లాక్ స్పాట్స్" గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు. రాత్రివేళ జిల్లా వ్యాప్తంగా పోలీసులు గస్తీలు నిర్వహించి బస్టాండు, రైల్వే స్టేషన్లలో కొత్త వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ఏటీఎంలు, బ్యాంకులు గస్తీలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఊరి చివర ఉన్న కాలనీలలో ముమ్మరంగా గస్తీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫేస్ వాష్, గో కార్యక్రమం ముఖ్య జాతీయ రహ దారులు అయిన యడ్లపాడు, రొంపిచర్ల, రాజుపాలెం, పిడుగు రాళ్ల పోలీసు స్టేషన్ పరిధిలోనితుమ్మలచెరువు టోల్ గేట్ వద్ద నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహనాల తనిఖీలు, విజిబుల్ పోలింగ్ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలా పాలకు అడ్డుకట్ట వేసేందుకు శ్రీ పల్నాడు జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారు.

## పన్నులు చెల్లించని కమర్షియల్ సంస్థలను చేస్తాం : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్** : గుంటూరు నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లించని కమర్షియల్ సంస్థలను సీజ్ చేయడం, నివాసాలకు ట్యాప్ కనెక్షన్‌లు తొలగిస్తామని, అప్పటికీ చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఆదేశాల మేరకు మిర్చి యార్డ్, నల్లపాడు రోడ్, శ్యామల నగర్, స్తంభాల గరువు, హనమయ్య నగర్, నల్లచెరువు, ఎల్ఆర్ గాంధీ నగర్, స్వర్ణాంధ్ర నగర్ తదితర ప్రాంతాల్లో కమర్షియల్ సంస్థ సీజ్, ఇతర నివాసాలకు మున్సిపల్ ట్యాప్ కనెక్షన్ ని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పన్నుల వసూళ్లు కీలకమని, నగరంలోని పన్నుదార్లు సకాలంలో పన్ను చెల్లించి జిఎంసికి సహకరించాలన్నారు. పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉండే వారికి జిఎంసి నుండి అందించే మున్సిపల్ ట్యాప్ కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ తొలగించడంతో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగింపు కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

# డేంజర్‌లో మైనర్ల డ్రైవింగ్

- కుర్రకారుకు నో లిమిట్స్ - నో రూల్స్
- శబ్ద,ధ్వని కాలుష్యంతో వీధుల్లో ఆకతాయిల వీరంగం
- పెరుగుతున్న ప్రమాదాలు
- హడలిపోతున్న స్థానికులు
- కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదా లకు కారణం అంటున్న ప్రజాసంఘాలు.





పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు బైక్ పై వస్తున్న బాలిక.

సత్తెనపల్లి క్రైం,మేజర్ న్యూస్: మైనర్ల డ్రైవింగ్..ర్యాష్ డ్రైవింగ్ ఇటీవల కాలంలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్న విషయం. రాంగ్‌రూట్‌లో వెళ్ళటం,ఓవర్‌టేక్ చేయటం ఇప్పటి కుర్రకారుకి ఫ్యాషనైపోయింది. ఇష్టారాజ్యంగా రోడ్లపై స్పీడ్ గా డ్రైవ్ చేస్తూ వాహనదారులను, పాదాచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు.తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.ఇంట్లో తల్లిదండ్రులు పట్టించుకోకపోవడమో, తమను ఎవరూ ఏమీ చేయలేరనే అహంకారమో గానీ రోడ్డు మీద రూల్స్ పాటించటం లేదు. ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవు తున్నారు.స్కూల్ పిల్లలకు, మైనార్టీ తీరని యువకులకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వటమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.ఇటీవల పట్టణంలో మహాశివరాత్రి రోజున ఉదయం అతివేగంతో డ్రైవ్ చేసి ఇద్దరు మైనర్లు మృతి చెందిన ఘటనను ఉదాహరణగా తీసుకోవచ్చు.నాలుగు రోజుల క్రితం ఓ వ్యక్తి మరొకరికి కారు డ్రైవింగ్ నేర్పుతూ పాత శివాలయం మలుపు వద్ద దాదాపు పది వాహనాలను ఢీ కొట్టాడు. ఆ సమయంలో వృద్ధులు, స్థానికులు హడలిపోయారు.ముఖ్యంగా 10 నుంచి 15 ఏళ్ల మధ్యలో గల స్కూలు విద్యార్థులు సైతం పాఠశాలకు బైక్ పై వెళుతుండటం ఆందోళన కలిగించే విషయం.

### చట్టాలను కఠినంగా అమలు చేయాలి:

మోటార్ వాహన చట్టంలోని 119 ఏ ప్రకారం మైనర్ల తల్లిదండ్రులకు గరిష్టంగా మూడేళ్లు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని,రవాణా, పోలీస్ శాఖ అధికారులు మోటార్ వాహన చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. మైనర్ల డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని అంటున్నారు. స్కూల్ కాలేజీ లలో అవగాహన కార్యక్రమం చేపట్టాలని, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచిస్తున్నారు.

## శ్రీలక్ష్మిని సన్మానించిన ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

జాతీయస్థాయి రాష్ట్ర స్థాయిలో ఫుట్బాల్ ఆడిన సందర్భంగా తాడిబోయిన శ్రీలక్ష్మిని ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో సన్మానించిన ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ దుద్దుకూరి బూసి బాబు గ్రామ పార్టీ అధ్య క్షులు సుబ్బారావు ఎంపీటీసీ మోపర్తి శ్రీనివాసరావు, పిఈటి వినయ్ కుమార్ హెచ్ ఎం నాగేశ్వరరావు రెండుసార్లు జాతీయస్థాయిలో ఫుట్బాల్ అనే సందర్భంగా ఆరుసార్లు జిల్లా స్థాయిలో ఫుట్బాల్ గేమ్స్ ఆడిన సందర్భంగా తాడి బోయిన శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉప్పలపాడు గ్రామ పెద్దలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు ఇంకా జాతీయస్థాయిలో ఫుట్బాల్ గేమ్స్ ఆడి గ్రామానికి స్కూల్ కి పేరు తేవాలని కొనియాడారు.

## పారిశుధ్య పనులను పిన్ పాయింట్‌గా పర్యవేక్షణ చేయాలి - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరై పారిశుధ్య పనులను పిన్ పాయింట్ గా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం పాల ఆసుపత్రి దగ్గర మస్టర్ పాయింట్, నెహ్రు నగర్, మోతీలాల్ నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో పర్యవేక్షణ సౌలభ్యం కోసం శానిటరీ డివిజన్ల పెంపు చేసి, పారిశుధ్య పనులకు అవసరమైన సామాగ్రిని అందించామన్నారు. కార్మికులను డివిజన్ల వారీగా రేషనలైజేషన్ చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల లేక ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు ఉదయం మస్టర్ కి సకాలంలో హాజరవ్వడం, పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్మికులు తప్పనిసరిగా ఉదయం మెయిన్ రోడ్ల స్వీపింగ్ పూర్తి అయ్యాక, ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రైన్లు, పరిసరాలు పరిశుభ్రం చేయాలన్నారు. అలాగే డివిజన్ల వారీగా ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా పారిశుధ్య విధుల్లోనే ఉండాలని, డెప్యుటేషన్ లకు అనుమతి లేదన్నారు. అనంతరం నెహ్రు నగర్, మోతీలాల్ నగర్ ల్లో పర్యటించి పలు ప్రాంతాల్లో పారిశుద్యంపై స్థానికుల నుండి అందిన ఫిర్యాదులను నేరుగా పరిశీలించి, ప్రజారోగ్య అధికారులు మరింత భాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. పలు ప్రాంతాల్లో పైప్ లైన్ లీకులు, డ్రైనేజి రోడ్ల మీదకు రావడం గమనించి ఆయా ప్రాంతాల్లో మరమత్తు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ, సిఎంహెచ్ఓ డాక్టర్ అమృతం, డిఈఈ కళ్యాణరావు, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ రాంబాబు, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల గురించి అవగాహన

**- కెఎల్ యు విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్**



తాడేపల్లి, మేజర్ న్యూస్: వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ గ్రామస్తులకు సూచించారు. బుధవారం తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో కెఎల్ యూనివర్శిటీ సీఎస్సీ హానర్స్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాలంటీర్లు ఇంటింటికి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిపై వంట తరువాత మంటలను నీళ్లతో ఆర్పాలని, పశువులకు దోమల నివారణకు వేసే పొగమంట గడ్డి వాములకు, గుడిసెలకు, పాకలకు దూరంగా వేసి నీళ్లు దగ్గర పెట్టుకోవాలని, గ్యాస్ పొయ్యిపై వంట పూర్తయ్యే వరకు అక్కడే ఉండాలని, 6 నెలలకు ఒకసారి ఐఎస్ఐ మార్కు కలిగిన కొత్త గ్యాస్ పైపును వాడాలని సూచించారు. పైపులో పగుళ్లు, ఎలుకలు కొరికాయేమోనని చూసుకోవాలని అన్నారు. గ్యాస్ వాసన వస్తే కిటికీలు, తలుపులు తెరిచి పొయ్యి నుంచి సిలిండర్ వేరు చేసి దూరంగా తీసుకెళ్లాలని, విద్యుత్ స్విచ్ బోర్డులు, వైర్లు ఎలుకలు కొరకటం తదితర కారణాలతో వైర్లులోని తీగలు బయట పడటం వలన స్విచ్ ఆన్ చేస్తే పొగలు, కాలిన వాసన రావటం, షార్ట్ సర్క్యూట్ వలన మంటలు వస్తే విద్యుత్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 101 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

## మట్టపల్లిలో నృసింహ స్వామి పరిణోత్సవము



దాచేపల్లి మేజర్ న్యూస్ : తంగెడ ఎదురు ఒడ్డున స్వయంభుగా వెలసిన శ్రీమట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో బుధవారం నిత్యకళ్యాణోత్సవము అర్చకస్వాములు, ఫణి భూషణాచార్యులు, పద్మనాభచార్యులు, మూర్తి నరసింహ మూర్తి వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు . అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయ్ కుమార్ , ఆలయ ఈవో సిరికొండ నవీన్ , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య

**తెనాలి, మేజర్ న్యూస్** కుటుంబ కలహాల నేపధ్యంలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పదిన సంఘటన తెనాలిలో చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణ ఇస్లాంపేటకు చెందిన యర్రంశెట్టి కళ్యాణ్(30) పలు రకాల పనులకు వెళుతుంటాడు. కుటుంబ కలహాల కారణంగా ఇతని భార్య పుట్టింటికి వెళ్లి అక్కడ వేధింపుల కేసు భర్తపై పెట్టింది. దీంతో మనస్తాపానికి గురై బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూ ఫార్మశీ కళాశాలలో జన ఔషధి పై అవగాహన సదస్సు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**



అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రధాన మంత్రి ప్రారంభించిన జన ఔషధి వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్ధులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి జన ఔషధి షాప్ లలో బ్రాండెడ్ ఔషధాలు కంటే జనరిక్ ఔషధాలు తక్కువ ధరకు లభిస్తాయని వాటి వాడకాన్ని ఫార్మసీ నిపుణులు, డాక్టర్లు వాటి వాడకాన్ని ప్రోత్సహించాలని తన అనుభవాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంగళగిరి లోని ఎయిమ్స్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీమంత్ కుమార్ మాట్లాడుతూ జన ఔషధి ఔషధాలు ప్రజలకు అందుబాటులోకి తేవటం వలన ఆరోగ్య సంరక్షణకు అయ్యే ఖర్చులు గణనీయంగా తగ్గినట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎ యిమ్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమ్య జ్యోతి మాట్లాడుతూ జన ఔషధి స్టోర్స్ లో లభ్యమయ్యే ఔషధాలు వైద్య పరికరాలు నాణ్యత ప్రమాణాలతో తయారు చేసినవేనని ఫార్మసీ విద్యార్ధులు వాటిని తెలుసుకొని వాటి వాడకాన్ని ప్రోత్సహించాలని అన్నారు. జన ఔషధి నోడల్ ఆఫీసర్ ఎ. హరి కృష్ణ జన ఔషధి స్టోర్స్ ప్రారంభించటానికి అవసరమైన వసతులు, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను గురించి పవర్ పాయింట్ విద్యార్ధులకు తెలియ చేశారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు విచ్చేసిన ముఖ్య అతిధిని, గౌరవ అతిధిని శాలువా, మొమెంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, సి. హెచ్. ప్రసాద రావు, డాక్టర్ ఎన్. హేమకుమారి, డాక్టర్ జి.వి. నాగరాజు తదితర అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## వెటర్నరీ విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ రూ.25 వేలకు పెంచాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్**




**గుంటూరు మేజర్ న్యూస్ :**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తపేట మల్లయ లింగం భవన్ నందు విలేకరులతో బుధవారం మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ హాజరయ్యారు. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వెటర్నరీ చదువుతున్న విద్యార్థులకు (బి.వి .ఎస్ సి, ఏ .హెచ్, ఎం .వి .ఎస్ సి, పి.హెచ్.డి) విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని. వెటర్నరీ విద్యార్థులు తమకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ పెంచాలని దాదాపు నెల రోజులు నుండి క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్నారని వారు మాట్లాడారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ కేవలం 7 వేలు పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు, పి హెచ్ డి విద్యార్థులకు 10 వేలు ఇస్తున్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారు, పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టేఫండ్లో అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశుశి శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహారం వస్తే ఏర్పాట్ల చేసుకోవాల్సి ఉంటుంది. ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుంది ఇదంతా అధిక వ్యాయా ప్రయాసలతో కూడుకున్నది కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్న వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు సమస్యను గత ప్రభుత్వ హయాంలో కూడా 2022 మార్చి నుండి 26 వరకు విద్యార్థులు క్లాసులు బహిష్కరించి ఆనాటి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు సిరి అప్పలరాజు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని స్వయంగా గన్నవరం పశు వైద్య కళాశాలలకు వచ్చి, హామీ ఇచ్చారు. కానీ వారి ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదు అని వారు మాట్లాడారు. ప్రస్తుతం పశు వైద్య విద్యార్థులు సమస్యలను తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ స్టైఫండ్ లేదు. 14 వేల నుండి 24 వేలు వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్నారు. 2013లో విద్యార్థులు చెల్లించే ఫీజు రూ .10,900 రూపాయలు ఉంటే 2025లో రూ. 47,500 పెరిగింది. కానీ ప్రభుత్వం బి.వి.ఎస్ సి, విద్యార్థులకు ఇప్పటికీ 7000 మాత్రమే ఉంది .ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఖర్చులు ప్రకారం 10శాతం శాతం అంటే నెలకు 700 పెరగాలి, అదేవిధంగా పెరుగుతున్న ఇన్ ఫ్లేషన్ 7 శాతం ప్రకారంగా చూసిన కనీసంగా నెలకు రూ.500 లుగా పెరగాలి. కానీ గత 13 సంవత్సరాలు స్టైఫండ్ పెంచకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. నిరసన దీక్షలు చేస్తున్న విద్యార్థులను హాస్టల్స్ లో ఉండడానికి వీలులేదని ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్, నగర కార్యదర్శి ప్రణీత్, అజయ్, చందు, అమీర్, సాయి గణేష్, జయంత్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## డొక్కాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య వేదిక

**గుంటూరు మేజర్ న్యూస్ :**




మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ 63వ జన్మదినం సందర్భంగా గుంటూరులోని వారి నివాసంలో జరిగిన వేడుకకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తో పాటు సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డొక్కా మాణిక్య వరప్రసాద్ 1962 మార్చ్ 5న పల్నాడు ప్రాంతంలోని పులిపాడు గ్రామంలో జన్మించి ఏసి కళాశాలలో న్యాయ విద్యను అభ్యసించి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఎల్. ఎల్. ఎం పూర్తి చేసి 2004లో తాడికొండ నుండి శాసన సభ్యునిగా ఎంపికై, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా, శాసనమండలి సభ్యునిగా అవిరళ కృషి చేశారన్నారు. రాజకీయాల ప్రవేశానికి ముందు దక్షిణ రైల్వేలో అధికార పదవికి రాజీనామా చేసి క్రియాశీలక పాత్ర పోషించారని, రాజకీయాల్లో ఉంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక విషయాలను నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అతి కొద్దిమంది నేతల్లో డొక్కా మాణిక్య వరప్రసాద్ ఒకరిని కొనియాడారు. గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గుర్రం జాషువాల ఆలోచనలను, భావాలను ప్రజల్లోకి తీసుకుని రావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన, జిల్లాల మార్పులు తదితర అంశాలపై ప్రజా ప్రయోజనాల కోసం స్పష్టమైన వైఖరిని వినిపించే వారిని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ జీవితం ప్రజలకు మరింత చేరువ కావాలని కాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు ఆలస్యంతో రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేనేజర్ న్యూస్**

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జగన్ నిర్లక్ష్యం, ఆ కారణంగా జరిగిన ఆలస్యంతో రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం జరిగిందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో 73%పూర్తయిన ప్రాజెక్టుపై జగన్ కాలయాపనతో నిర్మాణఖర్చు కూడా భారీగా పెరిగిందని, విద్యుదుత్పత్తి అవకాశాలూ కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నష్టాలు సరిచేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్న జీవీ తలపెట్టి న ప్రతి ప్రాజెక్టు పూర్తి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని తెలి పారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా బుధవారం ఈ మేరకు మాట్లాడా రు చీఫ్ విప్ జీవీ. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాజెక్టులపై రూ. 68వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ హయాంలో అది రూ. 35వేల కోట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్ రూ. 7లక్షల కోట్లు ఉంటే అందులో 10.3%ప్రాజెక్టుల మీదనే ఖర్చు పెడితే వైకాపా హయాంలో అది 2శాతం మించలేదన్నారు. ఇచ్చిన రూ.35వేల కోట్లలో రూ.10 కోట్లు జీతాలకే పోతే ఇక ప్రాజెక్టు గతేం కావాలని ప్రశ్నించారు. నిజానికి 2019లో తెలుగుదేశం ప్రభుత్వమే మళ్లీ వచ్చి ఉంటే 2020కల్లా పోలవరం పూర్తయి ఉండేదని.. ఒక్కఛాన్స్ పేరుతో వచ్చి ఓటేసిన పాపానికి ప్రజలకు జగన్ తీరని అన్యాయం చేశాడన్నారు. చంద్రబాబు రూ.1600 కోట్లతో పట్టిసీమ చేపట్టి రూ.40వేల కోట్లు దిగుబడులు సాధిస్తే... జగన్ ప్రాజెక్టుల కనీస నిర్వహణ పట్టించుకోలేదని తూర్పారాబట్టారు. 2014-19 మధ్య చంద్రబాబు 60 పైగా ప్రాజెక్టులు చేపట్టి 23ప్రాజెక్టులు పూర్తి చేసి 32లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారని, లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తెచ్చారన్నారు. రాయల సీమ ప్రాజెక్టులకే రూ.13వేల కోట్లు ఖర్చు చేశారని, అదే సీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ మాత్రం కేవలం రూ.3వేల కోట్లే ఖర్చు చేశారని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా సీమద్రోహిగా మిగిలారని రైతులే అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులకు రూ.2వేల కోట్లు ఖర్చు పెడితే జగన్ ప్రభుత్వంలో అది రూ.500 కోట్లు కూడా దాటలేదన్నారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా పులిచింతల గేటు కొట్టుకు పోయిందని, అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 2022లో, 2023 లో గుండ్లకమ్మ 2 గేట్లు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి కాకుండానే ప్రారంభించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు.



నదుల అనుసంధానం, బనకచర్ల పూర్తితో రాయలసీమ కరవు తీరుతుందని.. పల్నాడు ప్రకాశం జిల్లాలు గోదావరి జలాలలో ఒక పంట, కృష్ణా జలాలో మరో పంట పండించుకోవచ్చన్నారు. బొల్లాపల్లితో పాటు వరికెపూడిశల ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత సాగునీటిశాఖ మంత్రి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్





**గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో** : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న మహిళా సాధికారిత వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీస్ విభాగ మహిళలకు ఏర్పాటు చేసిన "ఉచిత వైద్య శిబిరం" కార్యక్రమాన్ని బుధవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు ట్రైన్ ఐపీఎస్ దీక్ష అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు,మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావు, సౌత్ సబ్ డివిజన్ డి.ఎస్.పి. ఎస్తేరు రాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో వరుస కిడ్నాపులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : వడ్డీ వ్యాపారుల ఆగడాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత వారం కిడ్నాప్ గురై చిత్రహింసలు అనుభవించి తృటిలో బయటపడ్డ ఆంజనేయ తరుణ్, ఆ ఘటన మరువక ముందే నిన్న మరో ఘటన. నమ్మకంగా తీసుకెళ్లి హత్య చేసిన వైనం. పోలీసుల కథనం ప్రకారం సత్తెనపల్లి కి చెందిన సుభాని వద్ద 12 లక్షల అప్పుగా తీసుకున్న మందడపు అంజిబాబు. తీసుకున్న బాకీ తీర్చలేదని పిడుగురాళ్లలో తన మిత్రుడు వద్ద ఉన్న అంజిబాబుని కిడ్నాప్ చేసి,కార్లో ఎక్కించుకొని మాచవరం మండలం నాగేశ్వరాపురం తండాకు తీసుకెళ్ళారు. మద్యం తాగించి దాడి చేశారు. అనంతరం మద్యంలో పురుగుల మందు కలిపి పోసిన ముఠా. స్థానికులను చూసి పరారైన దుండగులు. గుంటూరు ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. అంజిబాబు స్వగ్రామం సత్తెనపల్లి మండలం పాకాల పాడు చెందినవాడు. కార్ల ఫైనాన్స్ వ్యాపారం చేస్తుండేవాడు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించిన గురజాల డిఎస్పి జగదీష్. ఇప్పటికైనా వడ్డీ వ్యాపారం చేసి, దాడులకు తెగబడే వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు స్థానికులు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు



తాడేపల్లి, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపా ధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవా ధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా గోళ్ళపాడు పారిశుధ్యం

ముప్పాళ్ల, మేజర్ న్యూస్ : తిరుణాళ్లలు, సామూహిక కార్యక్రమాలు గ్రామాల్లో జరుగుతున్నప్పుడు ప్రధానంగా పారిశుధ్యాన్ని మెరుగుపరచి, గాలి, నీరు కలుషితం కాకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన పంచాయితీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని గోళ్లపాడు గ్రామంలో గురువారం ఆంజనేయస్వామి తిరుణాల వేడుకలు జరుగుతున్నాయి. అయితే ఒకరోజు ముందుగానే ప్రధాన రహదారులపై తిరుణాల బొమ్మలు విక్రయించేవారు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు వారికి ఇబ్బంది లేకుండా కాలువల్లో పుడికలుతీసివేసి ,, పిచ్చి చెట్లను తొలగించి, రోడ్లపై ఉన్న వ్యర్థాలను తీసివేయటం పంచాయతీ అధికారుల బాధ్యత. వారు స్పందించకపోవడంతో దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారే శుభ్రం చేసుకుంటున్నారు. ప్రధాన రహదారి, బొడ్రాయి పక్కనే, పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటంతో స్థానికులు, ఇతర గ్రామాల నుంచి వస్తున్న బంధువులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు

నూజెండ్ల మేజర్ న్యూస్:-

మండలంలో పెద్దవరం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అచ్చట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీలను గౌరవించాలని కోరారు.

అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి స్త్రీలని, బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగని తెలియజేస్తూ బాలికలను బాగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, పలువురు గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

-రూ.10లక్షల విలువైన 125గ్రాముల బంగారం స్వాధీనం

-కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళీకృష్ణ




**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రోడ్డుపై ఒంటరిగా నడిచి వెళ్లే మహిళల మెడల్లో బంగారు చైన్లు తెంచుకుని ద్విచక్ర వాహనంపై పారిపోయే నిందితుడిని తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.10లక్షల విలువైన 120 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. మంగళగిరి పట్టణానికి చెందిన శీలం కమల్ అనే యువకుడు గత కొన్నేళ్లుగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నాడు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆరు నెలల కాలంగా వరుస చైన్ స్నాచింగ్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వుల మేరకు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో తాడేపల్లి సీఐ బి కళ్యాణ రాజు, ఎస్ఐ ఖాజావలి తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి నిందితుడి ఆనవాళ్లు, టెక్నికల్ ఆధారాలు సేకరించారు. ఇన్ ఫార్మర్ల ద్వారా నిఘా ఏర్పాటు చేసి బుధవారం కనకదుర్గ వారధి వద్ద స్కూటీ పై వెళుతున్న కమల్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.10లక్షల విలువైన 125గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో హాజరుపర్చారు. కాగా కేసును ఛేధించిన తాడేపల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

# హెచ్చరిక ప్రమాదాల జరుగు ప్రదేశం





**పెదకాకాని, మేజర్ న్యూస్:**-మండల కేంద్రమైన పెదకాకాని జిల్లా పరిషత్ హై స్కూల్ సర్వీస్ రోడ్డు నుండి గౌడ పాలెం వెళ్లే మూల మలుపు వద్ద ఒక హోటల్ ఉండటంతో రోడ్డు పగిలి ప్రమాద ప్రమాదభరితంగా గుంట ఏర్పడి పాదాచార్లకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. గతంలో ఆ ప్రాంతంలోనే ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్య భర్తలకు యాక్సిడెంట్ జరిగి భార్య అక్కడికక్కడే మృతి చెందగా, భర్తకు గాయాలై ప్రాణాలతో బయటపడ్డాడు.రెండుమూడు రోజుల క్రితం ఒక మహిళ అటుగా వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి ఆ గుంటలోన పడి కాలు విరిగినట్లు సమాచారం. ఎన్నో ప్రమాదాలకు కారణమైన ఆ ప్రాంతాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణం మరమ్మతులు చేయాలని ప్రజల కోరుతున్నారు.

# నేటి నుండి హోసన్నా మినిస్ట్రీస్ 48వ గుడారాల పండుగలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

బ్రదర్ యేసన్న గారికి దేవుడు వాగ్దాన రీతిగా బయలుపరిచి సకల జనులకు సువార్తను ప్రకటించాలనే ఉద్దేశంతో దేవుని యొక్క వాగ్దాన నెరవేర్పుకై 48 సంవత్సరాల క్రితం గుంటూరు గోరంట్లలో గుడారాల పండుగను ప్రారంభించి ప్రతి సంవత్సరం అనేకమందికి దేవుని సువార్తను అందిస్తూ ఆధ్యాత్మికంగా మరింత బలపడేందుకు గుడారాల పండుగలు నిర్వహిస్తున్నట్లు గుడారాల పండుగలు నిర్వాహకులు పాస్టర్ అబ్రహం, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ రమేష్, పాస్టర్ ఫెడ్రిక్ పాల్, పాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 2025 మార్చి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు బ్రదర్ యేసన్న దేవుని వాగ్దానుసారం మొదటి సంఘాన్ని నిర్మించి సువార్తను ప్రకటించిన ప్రాంతమైన గుంటూరు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో హోసన్న మినిస్ట్రీస్ సొంత స్థలము అయిన లేమల్లె ప్రాంతంలోని హోసన్నా దయాక్షేత్రము నందు 48వ గుడారాల పండుగ నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు బ్రదర్ అనిల్ కుమార్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సభలను ఈ సంవత్సరం నుండి తమ సొంత ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొని దైవ ఆశీస్సులు పొందుతారని తెలిపారు.

